సంక్రాంతి కథల పోటీలో రు. 116/- కన్సొలేషన్ బహుమతి పొందిన కథ

ఆఫీసుల్లో దొరలుగా పెత్తనం చెలాయించేవాళ్ళు సాక్ష్యంతో సహా జనం చేతికి చిక్కితే....?

బీరప్ప తన ముంజేతి కడియాన్ని కుదువబెట్టుకుంటారేమోనని, లేదా కొంటారేమోనని వెండి బంగారపు కొట్లన్నీ తిరిగాడు. ఒకడు వెండిదేనా అంటే మరొకడు నీదేనా-అనిఅడిగిన తీరును గుర్తుకు తెచ్చుకుని ఓ బరువైన శ్వాస వదిలాడు బీరప్ప.

## బోయ జంగయ్య



తిరిగితిరిగి వేసారిన బీరప్పకు బాగా ఆకలేస్తోంది. చీకటిపడింది. సినిమాటాకీసు ముందున్న బండిమీది బజ్జీలతో, మున్సిపాలిటీవాళ్ళ నీళ్ళతో కడుపు నింపుకున్న బీరప్ప, బండివాడి సలహాపై ఆ రాత్రి పడుకొనటానికి గాంధీపార్కు చేరాడు.

పార్కుగేటు మూసివుంది. గేటు చువ్వల మధ్యనుండి చూస్తే గాంధీ విగ్రహం జైల్లో వున్నట్లు కనిపించింది. గాంధీగారు తన జీవితంలో అధిక భాగం జైల్లో గడిపాడు అన్న పంతులుగారి మాటలు గుర్తొచ్చాయి బీరప్పకు. "చచ్చినాక కూడ జైల్లోనే వుంచిండ్రు" అని బాధపడ్డాడు బీరప్ప. చేతులు జోడించి "అయ్యా! ఏమి సొతంత్రం తెస్తివో గాని, మా బతుకు అయ్యాల ఎట్లుందో, యియాలట్లనే వుంది. తెల్లోడు ఎల్లిపోయినా మా బతుకులు తెల్లారలేదు తండ్రీ" అంటూ రెండు మూడుసార్లు దండం పెట్టాడు. గాంధిగారు మేకపాలు తాగేవాడని పంతులుగారు చెప్పిన మాటలు గుర్తొచ్చి "ఆ మేకలు కాసేది నేనే చూడు! నాకెన్ని తిప్పలో" అంటూ అక్కడనుండి నడిచాడు బీరప్ప.

పోయిన సంవత్సరం పంచాయితీ ఎన్నికల్లో తన ఊరొచ్చి "నీకెపుడైనా పని వుంటే నా దగ్గరికి రా! మీ కోసమే మా పదవులు" అన్న ఇప్పటి సమితి ప్రెసిడెంటు మాటలు నమ్మి ఆ రేళ్ళనుండీ ఆఫీసుచుట్టూ తిరుగుతున్నప్పుడు, పడిన బాధల్ని ఒక్కొక్కటే కళ్ళముందుకు రాసాగాయి.

ఒక రోజు ప్రెసిడెంటుగారు తన గదిలో వున్నట్లు తెలుసుకున్న బీరప్ప గదిముందు కూర్చున్న అటెండరు కాశీం చేతిలో ఓ రూపాయి వుంచి, లోపలికెళ్ళి, "దండం దొర" అన్నాడు.

ఆ రోజు దినపత్రిక చదువుతున్నవాడల్లా, తలెత్తి బీరప్పను చూసి, మళ్ళీ పేపరు చదవడంలో మునిగాడు.

"నన్ను గుర్తుపట్టలేదా! దొరా."

కళ్ళు పేపరుమీద వున్నా, మనసు మాత్రం ఓ సంవత్సరం వెనక్కు వెళ్ళింది. ఈన పేరుఎందుకు తెలియదు— "అయినా ఎందరిననిగుర్తుంచుకుంటాం"

"ఎలచ్చన్లో మా వూరు వచ్చిండ్రు. అందరం తమ పార్టీకే జేకొట్టి ఓటేసి గెలిపిస్తిమి."

ఈయన "ఒక్కరి ఓట్లతోనే తాను గెలిచినట్లు" అని గొణుక్కున్నాడు.

"డప్పులు, కొమ్ములతో ఊరేగిస్తిమి. అయ్యాల్టి దావత్తుకు మీరు సారబొట్లు వంపితిరి. నేనొక యాటపిల్ల నిస్తిని. ఊరంతా ఓట్ల పండగ చేసుకుంటి."

"ఇంతకూ నీకేం కావాలి" అంటూ బీరప్ప మాటలకు అడ్డు తగిలాడు ప్రెసిడెంటుగారు. వెనుకటి కథలన్నీ వినదలుచుకోక.

"గదె! గొర్రె జీవాల్ని కొనుక్కుంటందుకు అప్పు యిస్తరని దరఖాసు పెట్టిన— శాన రోజులయ్యింది. తమరు తలుచుకుంటే...." మాటలు పూర్తికాక ముందే.

"నీవు మందలో నుండి గొర్రెల్ని పట్టించినంత సులువుకాదు-అప్పు ఇవ్వటం" అంటూ చెల్లి కొట్టాడు.

"జీ! సాబ్" అంటూ లోపలికొచ్చాడు కాశీం.

"ఈయన్ని మేనేజరు దగ్గరికి తీసుకుపో!"

"అచ్చా సాబ్!"

తనను గురుపట్టనందుకు బీరప్ప బిక్కముఖం వేసి ప్రెసిడెంటును మరీ మరీచూశాడు. అంతేకాదు, ఆయన తలమీద గోడకున్న ఇందిరా గాంధి బొమ్మను గుర్తించాడు. 'అమ్మా! నీ చెట్టుకు కాసిన నేతిబీరకాయలు' అంటూ చేతులెత్తి దణ్ణం పెట్టి, కాశీంను అనుసరించాడు బీరప్ప.

బీరప్ప గదిలో నుంచి పోగానే ఎంతో బరువుదిగినట్లనిపించింది ప్రెసిడెంటుకు. వాడు ఎందుకు దణ్ణం పెట్టినట్లు, వాడు చేతులెత్తి దణ్ణం పెట్టేటప్పుడు. వాడి గొడ్డలి సరిగ్గా తనను నరికేటందుకు లేపినట్లు కనిపించింది.

ఓటేసిన ప్రతి సన్నాసికి అప్పు యివ్వాలంటే ....

అంతలో ఓ జీపు హారను మ్రోగింది. బీరప్ప అదురుకుని పక్కకు జరిగాడు. దుమ్మునులేపుతూ పోయిన జీపునుచూస్తూ, "నీయక్క, జెర్రయితే టక్కరు పెడుతుండెనే...." అనుకుని, మళ్ళీ అప్పు గురించి ఆలోచిస్తూ నడుస్తున్నాడు—

ప్రెసిడెంటు తోడేలు అనుకుంటే మేనేజరు నక్క.

"ఏం! సంగతి బోయిడా" మేనేజరు నవ్వుతూ.

"ఏముందొర! గొర్రె జివ్వాలకు అప్పు ఇప్పియ్యమని దరఖాస్తు పెట్టి ఆర్నెల్లయ్యింది."

"ఈ ఆఫీసు ఏమన్నా గొర్రెనా, మేకనా నెలలనుబట్టి పిల్లలు పెట్టడానికి. ఇక్కడ జరిగే ప్రతి పనికీ ఓ రూలు, పద్ధతీ వుంటుంది" అన్నప్పుడు ఎదురు సీట్లో కూర్చున్న లోన్సు ఇన్‌స్పెక్టరు చిన్నగా నవ్వుకుని ఓసారిబీరప్పను, మేనేజరును చూసి-

"ప్రెసిడెంటుగార్ని కలువకపోయావా!" అన్నాడు.

"కల్సిన దొర"

"మరి! ఏమన్నడు?"

"ఇక్కడికి! తమరి దగ్గరికే పొమ్మన్నడు."

"పొమ్మంటే! ఏం లాభం?"

"ఆయన గుర్తుపటికూడా, గుర్తుబట్టనట్టే మాట్లాడిండు. ఆయనకు ఎలచ్చన్ల ఓటుగూడా వేసిని. ఇప్పుడవన్నీ...."

"అచ్చా! బిడ్డా! యాటను కూడా యిచ్చినవా! మరి మాకూడా ఓ యాటను

---

# 'భయం'

[ఇరాన్ కవి అహమద్ శామ్‌లూ కవిత]

నిజం చెప్పాలంటే—
నేను చావుకు భయపడను
దాని చేతులు విశాలంగా
వ్యాపిస్తూ.... వ్యాపిస్తూ
వాక్కుమారుగ కుంచించుకపోతయ్
కేవలం, ఈ నేలమీద
చచ్చిపోతున్నవాళ్ళని చూస్తేనే
నాకు భయం!
ఏంచేతంటే
ఇక్కడ శవాల్ని ఖననంచేసేవాడి
కేతనం
మనిషి నైతిక విలువకన్నా...
స్వేచ్ఛ కన్నా....
ఎక్కువ.
వెతకటం; పొందటం
ఆత్మదర్శనం పేరుతో
హద్దుల్ని మీరటం—
వీటన్నిటికన్నా చావు చాలా గొప్పది.
ఐనా నేను అలాటి
చావుకికూడా భయపడను!

అనువాదం:
—విద్యావణ్య కొప్లేకర్

యివ్వరాదు" మేనేజరు.

"కోతకు వనికొచ్చేయి లేవుదొర! అన్నీ కొదుమలె."

"అవ్వన్నీ మాకు చెప్పకు. నీవిట్లా గొర్రెను తేగానే బి. డి. ఓ గారికి చెప్పి అట్ల అప్పు యిప్పిస్తాం. ఏమంటరు ఇన్‌స్పెక్టర్‌గారు?"

"మీరు తలుచుకుంటే అరగంట చాలు."

బీరప్పకు కోవం ముంచుకొచ్చింది. "దొంగ నా కొడుకులు—తలుచుకుంటే.... అరగంట తలుచుకోకుంటే.... ఆర్నెల్లా" లోలోపల తిట్టుకున్నాడు బీరప్ప.

అన్నట్లే మరునాడు ఉదయం ఆఫీసు వెనకాల వున్న వేపచెట్టుకు కట్టేసిన గొర్రె అరుస్తూంది.

అప్పు మంజూరయిన కాగితం బీరప్ప చేతికొచ్చింది.

* * *

అర్ధరాత్రి అమవాస్య రోజు. అప్పుడే కరంటుపోయింది. పట్టణంఅంతా చిమ్మ చీకటి. గస్తీ తిరుగుతున్న ఓ కానిస్టేబుల్, జమేదారు ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటును తిడుతూ నడుస్తున్నారు. నడుస్తూ, నడుస్తూ హఠాత్తుగా ఆగిపోయిన కానిస్టేబుల్ని చూసి తానూ ఆగాడు జమేదారు.

"సార్" వణుకుతున్న గొంతూ, ముందుకు చూస్తూ.

"ఏంటోయ్.... ఏంటి."

"మీరు సరిగ్గా ముందుకు చూడండి సార్."

ఎదురుగ్గా మళ్ళీ 'చెక్' మంది.

"చూశారా! సార్ అక్కడ 'చెక్' మంది" మనిషి పూర్తిగా వణుకుతూ.

ఈసారి రెండుసార్లు 'చెక్' మంది.

"అనుమానం లేదు, అది కొరివి దెయ్యమే."

"అబ్బే అనుమానం ఎందుకు. తప్ప కుంట అదే! రెండేళ్ళ క్రితం ట్రాన్సఫరయిన మన మూర్తి యస్ ఐ గారిక్కూడా ఇక్కడే కనిపించిందట" జమేదారు.

ఇద్దరికీ గుండె వేగం పెరిగింది. కాళ్ళలో వణుకు మొదలయ్యింది.

"మన దస్తగిరి కానిస్టేబుల్‌కూడా నెలక్రింద ఇక్కడే కనిపించిందటసార్" అమాయక చూపులతో.

"వాడొట్టి పిరికి వాడు. స్టేషన్‌కు పరిగెత్తుకొచ్చిండు, డ్యూటీలో వుండి అట్ల రాకూడదు."

"అంటే మనం...."

"మనం డ్యూటీలో వున్నాం పద" అంటూ జమేదారు, తన టోపీని, బెల్టును సరిచేసుకున్నాడు.

"అయినా! మనం యూనిఫాంం మీద వున్నాంకద! సార్ అది మన—"

"అదే నేను చెప్పేది. పద...."

కానిస్టేబుల్ రెండు మూడు సార్లు కర్రను నేలకు కొట్టి, బూట్ల చప్పుడు చేశాడు. ఒక్కసారి శ్వాస పీల్చి వదిలి ఇద్దరూ ముందుకు నడిచారు. కొంచెం దూరం నడిచి మళ్ళీ పరిశీలనగా చూశారు. 'చెక్' మనలేదు కాని, అక్కడే ఏదో మండుతోంది.

"మనం ఎక్కడున్నాం" జమేదారు.

"డ్యూటీలో వున్నాం సార్!" అంటూ గట్టిగా కళ్ళు మూసుకొని తనచేతి కర్రను మండుతున్నవైపు విసిరాడు.

అంతే. మండే నిప్పు కింద పడ్డది.

ఓ నల్లని ఆకారం లేచి నిలిచుంది. అక్కడంతా పొగ సుళ్ళు తిరుగుతోంది.

"ఎవరక్కడ" అంటూ జమేదారు కళ్ళు మూసుకున్నాడు.

"........" చప్పుడులేదు—

"దయ్యానివా?.... మనిషివా?"

"మనిషినే దొర!"

"అమ్మయ్య" అంటూ కళ్ళు తెరిచాడు జమేదారు.

"సంపావురా! నా కొడకా" అంటూ కళ్ళు తెరిచిన కానిస్టేబుల్ కొంచెం ముందుకు నడిచి తనకర్రనందుకోబోయి వెనక్కొచ్చి- "సార్! వీని దగ్గర గొడ్డలుంది."

"గొడ్డలా" కొంతసేపాలోచించి.

"ఏ వూరు నీది."

"రాచకొండ."

తన కర్రనందుకుని మళ్ళీ వెనక్కొచ్చాడు కానిస్టేబుల్. ఉండేదికొండల్లో చేతిలోగొడ్డలి అంటేతప్పకుండావీడు..." జమేదారు ఆలోచన వేగం పెరిగింది.

"తప్పకుండా వాడే సార్" అంటూ కానిస్టేబుల్ కాస్త వెనక్కుజరిగాడు. జమేదారు కూడా పక్కకు జరిగాడు.

ఇద్దరూ ఒకరిచేయి ఒకరు పట్టుకుని భయాన్ని అదుపులోకి తెచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు.

"ఏయ్! నీదగ్గరున్న ఆయుధాన్ని యిటు పారేయి! లేకపోతే ఫైర్ చెయ్యాల్సొస్తుంది" జమేదారు.

"అడివిలో నీవు తప్పించుకోగలవు. కానీ ఊళ్ళో.... అందునా మా ఏరియాలో ఎటూ పారిపోలేవు. మేం డ్రస్సు మీదున్నాం. మమ్మల్నికూడా ఏం చేయలేవు. గప్‌చుప్‌గా సార్ చెప్పినట్లు చెయ్యి" అంటూ మరొకసారి కాస్త దగ్గరికి నడిచి పరికించి చూసి-

"ఆ కాలుతున్న బాంబును ఆర్పెయ్యి."

తనకేమీ అర్ధంగాక అలాగే నిల్చుంది ఆ ఆకారం.

"దాన్ని ఆర్పేయి ముందు" జమేదారు.

ఆర్పేశాడు.

"ఆ గొడ్డలి కూడా పారెయ్యి."

పారేశాడు.

"ఆ కింద ఉన్నవి బాంబులా! నీవు పక్కకు జరుగు."

## మల్లెపందిరి

### పర్వతాలు

వర్షపు రోజులలో :

మేఘ కృష్ణాజిన ధరాః
ధారా యజ్ఞోపవీతినః।
మారుతాపూరిత గుహాః
ప్రాధీతా ఇవ పర్వతాః॥

మేఘాలనే కృష్ణాజినం ధరించి, సెలయేళ్ళనే జందెపు పోగులు గలిగి, గుహలలో (గుండెలలో) గాలిని కుంభించి— జ్ఞానఖనులై యోగసాధనలో ఉన్నవారిలా వున్నాయి పర్వతాలు.

—సౌభరి

ఆంధ్రజ్యోతి

సచిత్ర వార పత్రిక

## 1982 సంక్రాంతి కథల పోటీలో సాధారణ ప్రచురణకు స్వీకరించిన కథల జాబితా

1. రాక్షసముద్ర —శ్రీమతి డి. సుజాతాదేవి, విజయవాడ
2. కాలని తెప్ప —శ్రీమతి జి. అమృతలత, ఆరుమూరు
3. ఊగరా! ఊగరా! ఉరి కొయ్యనందుకుని ఊగరా! —శ్రీ దాట్ల నారాయణమూర్తిరాజు, విశాఖపట్నం
4. బానిస —శ్రీ కప్పగంతుల మల్లికార్జునరావు, రాజమండ్రి
5. పొగమంచు —శ్రీ సింహాద్రి దేశిరాజు సునాబేడ
6. వికలాంగిని —సస్యశ్యామల (జి. యస్. రాణి), రాజమండ్రి
7. సిగ్గుబిళ్ళ —శ్రీ శివల జగన్నాథరావు, విశాఖపట్నం
8. నందుకాపెట్టి —శ్రీమతి ఐ. వి. యస్. అచ్యుతవల్లి, రాజోలు
9. ది కీప్ —లలితా మన్నెం, రాజమండ్రి
10. తప్పు —శ్రీ యెర్రంశెట్టి శాయి, సికింద్రాబాద్
11. బొరుసు లేని బొమ్మ —శ్రీ తల్లావఝ్ఝుల సుందరం, హైదరాబాద్
12. పల్లెల్నే పైలం —శ్రీ ఇ. వి. రమణారావు, సి. ఎల్. నరసింహారావు, హైదరాబాద్
13. ఈ దేశం మరి బాగుపడదు —శ్రీ కాయితి అప్పారావు (అప్పాజీ) వాల్తేరు ఆర్. ఎస్.
14. సంత —డాక్టర్ పి. గిరిజ, సత్తెనపల్లి
15. కొత్త రైతు —శ్రీ గుంటక సాంబిరెడ్డి, హైదరాబాద్
16. అసూర్యంపశ్య —శ్రీ కాశీనాథ & కాశీనాథ, ఒంగోలు, కల్లూర్.
17. జీవితం—ప్రేమ=? —శ్రీమతి కాకాని కమల, హైదరాబాద్
18. ఇది కథ కాదు —శ్రీ పి. నాగేశ్వరరావు, దామవరం
19. ఊతకర్ర —శ్రీ ఓలేటి బుచ్చిబాబు, పార్వతీపురం
20. తుపాను తీరం దాటింది —శ్రీ ఎ. వి. మంగపతిరావు, శ్రీ పి. వి. సుబ్బారావు, ఏలూరు

—ఎడిటర్

పక్కకు జరిగాడు.

ఇద్దరూ వెళ్ళి క్రిందపడ్డవాటిని మెల్లగా చేతిలోనికి తీసుకుని చూసి తెల్లబోయారు. అది జక్‌ముఖ్ సంచి. ఇంతకు ముందార్పింది, కాలుతున్న చుట్ట. ఒకరి ముఖం ఒకరు చూసుకుని, ఇద్దరూ వొకేసారి అతని వైపు చూశారు.

గొంగళి కప్పుకున్న ఆకారం చేతులు జాడించి నిల్చున్నాడు.

"ఎవర్రా! నీవు" కానిస్టేబుల్.

"బీరిగాన్నయ్యా!"

"ఇక్కడేం చేస్తున్నవ్."

"పండుకున్న దొర."

"పండుకున్నడి కాక. ఓ చుట్ట తాగి అందర్నీ పరేషాను చేస్తావురా! దొంగ నా కొడకా! పద స్టేషనుకు" కానిస్టేబుల్.

బీరప్పకు ఎటూ అర్థంకాలేదు. నిశ్చేష్టుడై నిలుచున్నాడు.

"అరె! నడూ! బే" అంటూ నెత్తిమీద కర్రతో కొట్టాడు కానిస్టేబుల్. ఆ దెబ్బకు నెత్తి రుమాలు మడతల్లో నుండి గుడ్డతో చుట్టిన కట్ట వూడి కిందపడింది. దాన్ని తీసుకుని జమేదారు వైపు చూశాడు.

"పదపోదాం.. జాన్‌దేవ్ భేవకూఫ్‌కు" అంటూ జమేదారు స్టేషను వేపు నడిచాడు. ఆ కట్టను జేబులో పెట్టుకుంటూ తాను ఫాలో అయ్యాడు కానిస్టేబుల్.

"అయ్యా: నా సుట్టాకు, పొగాకుంది దొర!" భయపడుతూనే, ఆతురతతో అడిగాడు బీరప్ప.

"ఉండు భే! మేం మాత్రం చుట్ట తాగమా?" అంటూ వెళ్ళిపోయారు.

ఎటూ అర్థంకాని బీరప్ప, ఈ పోలీసోల్లు కూడా, ఇట్ల చేస్తే, ఇంకెవర్కి చెప్పుకోవాలె" అనుకుంటూ ఈ పట్టణంలో ఉండే మనుషుల్నిగూర్చి ఆలోచించి, "ఇది ఊరా.... అడివా".... అనుకుని, పొద్దున ఆఫీసులో జరిగిన సంఘటన గూర్చి ఆలోచిస్తున్నాడు.

లోన్ శాంక్షను ప్రొసీడింగు తీసుకెళ్ళి అక్కౌంట్సు సెక్షన్లో యివ్వగానే అక్కౌంటెంటుగారు దాన్ని కిందా మీదా చూసి "ఇది మా సెక్షనుకు యింకా రాలేదు" అంటూ తిరిగి బీరప్పకు యిచ్చాడు.

"చూడు! కాగితం పట్టుకుని రాగానే చెక్కు చేతికొ సదా! తండ్రీ! ఓ వారం రోజుల తర్వాత రా!" వెటకారంగా అన్నాడు అక్కౌంటెంటుగారు.

"వారం" అనేసరికి బీరప్పకు చలి జ్వరం వచ్చినంత పనయింది. అక్కౌంటెంటును చూస్తూ నిలుచున్నాడు.

"ఏం! చూస్తవు. ప్రొసీడింగ్ కాంగనే చెక్కు అవుద్దా! బడ్జెట్ చూడాలి, అదీగాక, చెక్కు బుక్కు అయిపోయిందేమో...." అని, అనుమానం వెలిబుచ్చాడు.

చెప్పవాల్సికుండా చూస్తున్న బీరప్పలో అదో భావం కదిలింది. అంతలో 'టంగ్' మంది గోడ గడియారం.

అందరూ భోజనాలకని వెళ్ళారు.

బీరప్ప తన గొంగళిని మడిచి నేల మీద వేసి దాని మీద కూర్చున్నాడు. లంకలో హనుమంతుడు తన తోక చుట్ట మీద కూర్చున్నట్లు. అప్పుకోసం దరఖాస్తు పెట్టి చాలా తప్పుపని చేశానన్నట్టు ఓ బరువైన శ్వాస వదిలాడు. "గొర్రెనుతిన్న నా కొడుకులకు ఇంత ఇస్వాసంలేదు." వీళ్ళకంటే నా మందకాడి కుక్క నయం. చారెడు గంజిపోస్తె దినమంతా కాందను కాసుద్ది-"

మరోసారి, గడియారం రెండు

# ఆంధ్రజ్యోతి

## ఆదివారం కొత్త సీరియల్

**17-1-82 నుంచి ప్రారంభం! సత్యజిత్‌రాయ్ నవల**

బహుముఖ ప్రజ్ఞాశాలి శ్రీ సత్యజిత్ రాయ్. భారతీయ చలనచిత్ర కళకు అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించిపెట్టిన

## రాయల్ బెంగాల్ టైగర్



ఘనత ఆయనదే. చలన చిత్ర దర్శకుడుగా, సంగీత దర్శకుడుగా, చిత్రకారుడుగానే కాక బెంగాలీలో ఉత్తమ రచయితగా కూడా ఆయన పేరు పొందారు. తన తాతగారు ఉపేంద్ర కిశోర్ రాయ్ స్థాపించిన "సందేశ్" అనే బాలల మాస పత్రికను సత్యజిత్‌రాయ్ చాలాకాలంగా నడుపుతున్నారు.

'ఫేలూదా' అనే డిటెక్టివ్ పాత్రతో శ్రీ సత్యజిత్ రాయ్ చాలా డిటెక్టివ్ నవలలు వ్రాశారు. వాటిలో రెండింటిని (సోనార్ కెల్లా, జొయ్ బాబా ఫెలూనాథ్) చలన చిత్రాలుగా నిర్మించారు. ఆయన వ్రాసిన మరొక డిటెక్టివ్ నవల "రాయల్ బెంగాల్ రహస్య" అనే నవలిక అనువాదాన్ని "రాయల్ బెంగాల్ టైగర్" అనే పేరుతో 'ఆంధ్రజ్యోతి' ఆదివారం అనుబంధంలో 17-1-82 సంచిక నుంచి మొదలుపెట్టి ధారావాహినిగా ప్రచురించనున్నామని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము. బెంగాలీ నుంచి అనువాదం చేసినవారు సూరంపూడి సీతారామ్.

ఆసక్తి కలిగించే ఈ ప్రఖ్యాత నవలను మా పాఠకులు వారం వారం చదివి ఆనందించగలరని నమ్ముతున్నాము. —ఎడిటర్


కొట్టింది టంగుమని శబ్దం విన్న బీరప్ప గడియారంవైపు చూశాడు. ఎవరున్నా. లేకున్నా గడియారం తనంతట తాను నడుస్తూనే వుంది. "మనుష్యులకంటే యిదే నయం కదా!" అనుకుంటూ చుట్టూ చూశాడు. పైన ఫ్యాను తిరుగుతూనే వుంది. లైట్లు వెలుగుతూనే వున్నవి.

గోడ గడియారం టంగ్, టంగ్‌మంటూ మళ్ళీ మూడుసార్లు కొట్టింది. అక్కౌంటెంటు యింకా రాలేదు. అన్నం తినడానికి యింత సేపు యెందుకు పట్టిందో తనకు అర్థం కాలేదు. ముంతెడు బువ్వ మూడు గడియల్లో పూర్తి చేస్తాడు తాను. మూడు పూటలు తిన్నా నా కొడుకులు, ఒక్క పూట పనిచెయ్యరు. కట్టలకు కట్టలు జీతాలు తీసుకుని తిని తాగడం మాత్రం తెలుసు. ఊళ్ళలో, మానెడు గింజలకు ఎకరాలకొద్దీ పొలాన్ని దున్నుతాం. అసలు తిండి తిన్న వళ్ళు పనిచేయకుంట ఎట్లుంటది. అందుకే కొత్త కొత్త రోగాలు.

"ఏమయ్యా! నీవింకా ఇక్కడే వున్నావా? పోలేదా" బీరప్ప కాగితం పట్టుకుని చెప్పులు గొంగళిదగ్గరే వదిలి అక్కౌంటెంటు టేబిల్ దగ్గరికి పోయి నిల్చున్నాడు.

"చూడు! [illegible]యడా! పొగ లేందే సిగం రాదని నీకు తెలియదా?"

బీరప్ప వళ్ళు ఒక్కసారి మొద్దుబారి నట్లయింది.

"అంటే ఇంకా ఇవ్వాలన్నమాట. నిన్న తిన్న గొర్రె ఇంకా అరగనేలేదు.. మళ్ళీ ....యాడ తిని, యాడ మూతి రాసే కోడి నా కొడుకులు' అంటూ లోలోపల తిట్టుకున్నాడు.

"అర్థం కాలేదా!" అక్కౌంటెంటు.

"యిప్పుడు నా దగ్గర చిల్లిగవ్వ లేద్దొరా!"

"దగ్గరుంటాయా? తేవాలి మరి! అంతే."

"రేపు బేంకులో తీసుకున్నాక తెచ్చిస్త దొర."

"అచ్చా! చేపకు ఈత నేర్పుతున్నా వన్నమాట"

బీరప్ప చప్పుడు చేయలేదు.

"ఆ చేతికి వుంది వెండి కడియమేగా?"

"ఎండిదికాక రాతెండిదా! మరి. పెండ్లిలో అత్తగారు పెట్టిన నగ యిది" అంటూ చేతికున్న కడియాన్ని తిప్పి చూసుకున్నాడు. వంటి రాపిడికి అరిగిన కడియాన్ని మరీ మరీ చూసుకున్నాడు.

* * *

బ్యాంకు ఆవరణం అంతా యిచ్చి, పుచ్చుకునే జనంతో కిక్కిరిసి వుంది. సమితి అక్కౌంటెంటు కళ్ళు బీరప్పను వెతుకుతున్నాయి. హాలంతా కలియజూసి బయటి గేటు వైపు నడిచాడు. ఎదురుగా సైకిల్ దిగుతూ ట్రెజరీ అక్కౌంటెంటు

"ఏం గురూ! చెక్ క్యాష్ అయ్యిందా!"

"అయినట్టే కానీ, వాడే కనిపించలేదు"

"అంటే! చెక్కొకాడా!" అదుర్దాగా అడిగాడు. ట్రెజరీ అక్కౌంటెంటు తాను అనుకున్నట్లే జరిగింనని నొసలు కొట్టుకున్నాడు.

"నేను వచ్చేవరకు గేటుదగ్గరే వుండమని చెప్పా!"

"దండగ గురూ! నేను చెప్పానుగా మీ దగ్గర రోజూ బ్యాంకు పేరు చెప్పి యెంతోమంది యెగనామం పెడతారని."

"ఎంత మోసం చేశాడు. అమాయకుడిలా ఉండి"

"చూడు గురూ! రోగి బెడ్ మీదున్నప్పుడే ఫీజు లాగాలి, రోగం కుదిరిందా? మనిషి కనబడడు. ఫీజు బాకీ పడుద్ది"

"అదీ నిజమే అనుకో! కాని నేను అంత తెలివితక్కువ వాణ్ణేం కాదుగా! వాడి వెండి కడియం నాదగ్గరుంది" అంటూ బీరప్ప చెక్కు తీసుకునేముందు తనదగ్గరుంచిన కడియాన్ని జేబులోనుంచి తీసి చూపించాడు. దాన్ని చూసిన ట్రెజరీ అక్కౌంటెంటుకు మరో అనుమానం తగిలింది.

"ఆయన దగ్గర కడియముంటే తనకే

## తెలుగువారిలో 1981 ప్రముఖ వ్యక్తి?

గత సంవత్సరం—అనగా '1981లో తెలుగువారిలో ప్రముఖ వ్యక్తి ఎవరు' అనే శీర్షికకు మా పాఠకులు 28-2-1982 లోపున తమ నామినేషన్లను పోస్టు కార్డుమీద కాని. ఇన్ లాండ్ లెటర్ మీదకాని వ్రాసి పంపితే 1982 మార్చినెలలో ఫలితాలను పత్రికా ముఖంగా ప్రచురిస్తాము.

చిరునామా :

'తెలుగు వారిలో ప్రముఖవ్యక్తి.'

C/o ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక, లబ్బీపేట, బాక్సు నెం : 712
విజయవాడ —520 010.

—ఎడిటర్

ముస్తది" అని గుర్తుకు రాగానే ఎలాగైన అతన్ని పట్టుకోవడం తప్పనిసరి అనుకుంటూ "బహుశా! బస్టాండు వెళ్ళొచ్చు పోదాం! పద!"

"అతను యింకా వుంటాడంటావా?"

"మన ఆర్. టి. సి. బస్సుల సంగతి మనకు తెలియందేముంది. తప్పక ఉంటాడు పదండి" అంటూ ఇద్దరూ సైకి లెక్కి బయలుదేరారు.

బస్టాండ్ నిండా జనం అటూ, ఇటూ తిరుగుతున్నారు ఈ ఇద్దరికళ్ళూ బీరప్పను వెదుకుతున్నాయి. దూరంగా ఒక పండ్ల బండి దగ్గర గొంగళి– తలపాగ కనిపించింది.

"అమ్మయ్య" అంటూ ఓసారి ఊపిరి పీల్చి ఇద్దరూ ఒక్క అంగలో అక్కడికి చేరి చూసేసరికి బీరప్ప కాదు. అతని సోదరుడెవరో....

తన ముందుకే వచ్చి నిలుచున్న వీళ్ళను చూసి, "అయ్యా: అక్కడున్న బస్సు ఏ ఊరికి పోద్ది."

"తాతగారి ఊరికి" ట్రెజరీ అక్కౌంటెంటు జవాబు.

"అంత కోపం ఎందుకు నాయినా! సదువురాని సన్నాసిని. సదివి చెపుతారేమోనని అడిగిన."

"ఇంకా నయం! నీకే చదువు చెప్పమనలే!" సమితి అక్కౌంటెంటు. ఇద్దరూ వెళ్ళడానికి సిద్ధంగావున్న బస్సువేపు నడిచారు.

బస్సులో ముందు గొడ్డలి, ఆ తర్వాత ఎర్రగీతల రుమాలు, ఆతర్వాత బీరప్ప ముఖం కనిపించాయి. ట్రెజరీ అక్కౌంటెంటు సమితి అక్కౌంటెంటుకు సైగతో చూయించాడు. ఇద్దరూ గప్‌చుప్‌గా బస్సెక్కి బీరప్ప పక్కన నిలుచున్నారు.

బీరప్ప తన ఆలోచనలో తానున్నాడు. "గొర్రెల్ని కొనాలి, కాలం మంచిగైతే, సంవత్సరానికే రెండింతలయితయి. బీరప్ప దేవునికో గొర్రెపొటేల్ని యిడువాలి"

"ఏమోయి చెప్పకుండ వచ్చినవు?" సమితి అక్కౌంటెంటు ప్రశ్న.

బీరప్ప ఒక్కక్షణం బిత్తరపోయి చూశాడు.

"నిన్నే! మేం బ్యాంకు దగ్గరికి వచ్చేసరికి వెళ్ళొచ్చినావ్?"

"రకం ఇవ్వంగనే, బయటకొచ్చి చూస్తి. ఎవరూ కనిపియ్యలే. మళ్ళొచ్చినాక కలువొచ్చు అని."

ఇంకానయం - వచ్చే జన్మలో అనలే- "తియ్.... తియ్.... ఏదో ఈ సారు చెప్పిండని చెక్ పాస్ చేస్తే."

బీరప్పకు వళ్ళు మండింది. ఎన్నో రోజుల నుంచి అనుభవిస్తున్న బాధ కోపంగా మారింది. ముఖకవళికలు మారినవి. కనుగ్రుడ్లు ఎర్రనైనవి. నోటిలో చుట్ట ఎర్రగా కాలుతూ పొగను వదులుతోంది. తాగుతున్న చుట్టను నేలకొట్టి, తుపుక్కున బస్సుకిటికీలోనుంచివుమ్మేసి:

"నీ అయ్యకేమన్నా బాకా" అంటూ యిద్దరివైపు చూశాడు.

"ఒరేయి! నీ కడియం నా దగ్గర వుందిరా" అంటూ జేబిలోనుండి కడియం తీసి బీరప్పకు చూపించాడు

బీరప్ప వెంటనే లేచి కడియాన్ని లాక్కోబోయాడు. అంతవరకు చూస్తున్న ట్రెజరీ అక్కౌంటెంటు కూడా సమితి అక్కౌంటెంటుతో చేయి కలిపాడు. ముగ్గురి చేతులు కడియంలో చిక్కినయి.

బీరప్ప బస్సులో వున్న వారివైపు చూసి, మళ్ళీ వెంటనే కడియంవైపు, కడియాన్ని గుంజే వాళ్ళవైపు చూశాడు.

ఇక అంతే!

"దొంగలు.....దొంగలు.....దొం...." అంటూ అరిచాడు. బస్సులోని జనం వొక్కసారే లేచి యిద్దర్నీ చితకతన్నారు

బస్సు కదిలింది....

బీరప్ప చేతిని కడియం మెరుస్తోంది.

